క్లుప్తంగా

మహిళల సంక్షేమానికి పెద్దపీట



స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజాప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 103 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్యదర్శి కృష్ణయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.81లక్షల పనులకు భూమిపూజ

జడ్చర్ల: మండలంలోని గంగాపూర్‌లో రూ.81 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ, లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో షెడ్డు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముడా నిధుల నుంచి రూ.42లక్షలను గంగాపూర్‌కు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ శివకుమార్, మాజీ సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బృందగాన పోటీల్లో పాల్గొనాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: భారత్ వికాస్ పరిషత్ పాలమూరుశాఖ ఆధ్వర్యంలో త్వరలో జాతీయ బృందగాన పోటీలు నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. సంస్థ కార్యాలయంలో మంగళవారం బీవీపీ కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. బీవీపీ పాటల పుస్తకం నుంచి హిందీ, సంస్కృత భాషలో 8–10 మంది విద్యార్థులు బృందంగా ఏర్పడి పాటలు పాడాలని కోరారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. మిగతా వివరాలకు భూషణ్‌పాండే (9849340278), బస్వరాజ్ (6281893202)ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో పాండురంగం, రమేశ్‌చందర్, వెంకటేశ్వరగుప్తా, బస్వరాజ్, చంద్రుడు, రాఘవరెడ్డి, సహదేవ్, సురేశ్‌చందర్ దూత్, రాజేశ్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



మహమ్మదాబాద్: మారుమూల తండాల్లో తాగునీటి సమస్యను తీర్చేందుకు ఎంపీ నిధులతో బోర్లు వేయిస్తున్నట్లు బీజేపీ జిల్లా నాయకుడు తిరుపతిరెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీ నిధులతో గుంగ్యాతండాలో బోరు వేయించారు. ఆయా గ్రామాల్లో 7బోర్లు వేయించినట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు కొన్ని గ్రామాలకు రానందున తాగునీటి సమస్య ఏర్పడిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మూసనర్సింహులు, కుర్వకృష్ణ, పవన్, యువకులు ఉన్నారు.

పడిగాపులు.. ప్రదక్షిణలు



మహమ్మదాబాద్‌లో ఎరువుల దుకాణం ఎదుట గుమిగూడిన రైతులు

- యూరియా కోసం రైతుల ఇక్కట్లు
- పీఏసీఎస్‌లకు రోజుల తరబడి చక్కర్లు
- సరిపడా పంపిణీ చేయని ప్రజాప్రభుత్వం
- పట్టించుకునే నాథుడే లేడని ఆరోపణలు

మహమ్మదాబాద్: రైతులకు మేలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇన్ని కష్టాలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అనిపేరు చెప్పి రైతులకు న్యాయం చేయకుండా పోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా యూరియా కోసం రైతులు పడిగాపులు గాస్తున్నారు. వరినాట్లు వేసి 20రోజులు సమయం దాటుతున్నా.. ఇప్పటికీ యూరియా చల్లక పోవడంతో పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం 4గంటల నుంచి సాయంత్రం వరకు పడిగాపులు గాసినా ఫలితం లేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం రైతులు నిత్యం ఇన్ని అవస్థలు పడుతున్నా.. పట్టించుకునే అధికారులే కరువయ్యారని ఆరోపిస్తున్నారు.

యూరియా దొరకదని ఇళ్లల్లో స్టాక్

ఈ పంటకు సరిపడా యూరియా తీసుకున్నా.. వచ్చే పంటకు దొరకదన్న పుకారుతో రైతులు కొంత మంది ఎక్కువగా యూరియా సేకరించి ఇళ్లల్లో స్టాక్ చేసుకుంటున్నట్లు చర్చించుకుంటున్నారు. దీంతో యూరియా మరింత కొరత ఏర్పడుతున్నదని కొందరు దళారులుగా ఎక్కువ ధరలకు అమ్ముకునేందుకు కూడా తీసుకెళుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సాగును బట్టి సంబంధిత అధికారులు రైతులకు యూరియాను పంపిణీ చేస్తే సరిపోతుందని.. ఎలాంటి అల్లర్లు తావుండదని.. వచ్చిన యూరియా సరిపోతుందని ఓవైపు అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అవసరమున్న రైతులను గుర్తించి యూరియా పంపిణీ చేయిస్తే అందరికీ తగిన న్యాయం జరుగుతుందని తెలుపుతున్నారు.



ఓ రైతు ఇంట్లో స్టాక్ చేసుకున్న యూరియా

ఇకపై ఒక రైతుకు ఒకే బస్తా..!



యూరియా కోసం వచ్చి వినాయక మండపంలో నిద్రిస్తున్న రైతులు

నవాబుపేట: కావాల్సినంత యూరియా ఇక కలగానే మిగలనుంది. ఇప్పటి పరిస్థితిలో అరకొర యూరియానే రైతులకు ఆదెరువు కానుంది. కొరత మూలంగా ఇబ్బందులు పడుతున్న రైతులకు పిడుగులాంటి వార్త నెత్తినపడింది. ఇప్పటి వరకు ఒక్క రైతుకు రెండు బస్తాల యూరియా ఇస్తుండగా.. తాజాగా కొరత నేపథ్యంలో ఒక్కరికి ఒక్కటే ఇవ్వాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. దీంతో రైతులకు యూరియా లభించపోగా.. దాని కొరత మాత్రం తీరే పరిస్థితి లేదు. తాజాగా ఆరువందల బస్తాల యూరియా మాత్రమే అందుబాటులో ఉండడంతో ఎక్కువ మందికి అందించాలనే ఉద్దేశంతో ఒక్కరికి ఒకే బస్తా ఇవ్వాలని అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కలెక్టర్ ఆదేశాలతోనే..

రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని కలెక్టర్ అదేశాలతోనే యూరియా పరిమితిని విధిస్తున్నాం.గతంలో ఒక్క రైతుకు రెండు బస్తాలు ఇవ్వాలని చెప్పడంతో అలాగే పంపిణీ చేశాం. తాజాగా కలెక్టర్ ఒకే బస్తా ఇవ్వాలని చెప్పడంతో ఒక్కరికి ఒకే బస్తా ఇస్తాం. రైతులు అందరూ ఈ విషయాన్ని గమనించాలి. మండలానికి కేటాయించిన యూరియా ఇక్కడి రైతులందరికీ అందించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. మహిళలకు ప్రత్యేలైన్లు ఏర్పాటు చేసి యూరియా అందించేలా చూస్తాం.

– హన్మంత్, సహకార సంఘం అధికారి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



దమగ్నాపురంలో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దమగ్నాపూరంలో రూ.84లక్షలతో చేపట్టే సీసీరోడ్లు, డ్రెయినేజీలు, బస్టాండ్, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోట్లు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, అప్పంపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, నాయకులు వెంకటేశ్, దామోదర్, జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మించాలని వినతి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: భగీరథకాలనీ కమాన్ వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని శ్రీభగీరథ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జగదీశ్వరాచారి, కోశాధికారి వెంకట్రాంరెడ్డి మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అక్కడున్న బస్‌షెల్టర్‌ను రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారని, అప్పటి నుంచి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే కాలనీలోని డ్రెయినేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకుందని పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని గృహాలకు మిషన్ భగీరథ పథకానికి సంబంధించి నల్లా బిల్లులను ఆన్‌లైన్ చేయాలన్నారు.



కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

‘యూరియాపై రాజకీయం తగదు’



స్టేషన్ మహబూబ్‌నగర్: యూరియాపై బీఆర్ఎస్ రాజకీయం చేయడం తగదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. యూరియా కొరత ఉందంటూ తమ స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతులపై బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దని, యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మరో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు యూరియా కొరత అని బోగస్ ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా యూరియాను రైతులందరికీ అందించే ఏర్పాట్లు చేస్తుందన్నారు. కేంద్రం యూరియాపై నిర్లక్ష్యం చేస్తుందన్న విషయం తెలిసి కూడా రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి

నవాబుపేట: పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు కొండాపూర్‌లో కొత్తరేషన్‌కార్డుల లబ్దిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో మైసమ్మ ఆలయ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తులసీరాంనాయక్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నీలకంఠం ఉన్నారు.

‘హక్కులను కాలరాసిన కేంద్రం’

దేవరకద్ర: కార్మికులు సమ్మె చేసుకునే హక్కును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాసిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆరోపించారు. మంగళవారం దేవరకద్ర మార్కెట్ యార్డులో జరిగిన మహాసభల ఆహ్వాన సంఘం ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసిందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ప్రతినిధులు పాల్గొన్నారు.

వక్రతుండం.. మహాకాయం



నవ రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందాలనే కాన్సెప్ట్ ప్రదర్శన

పాలమూరు: మహబూబ్‌నగర్ ఫస్ట్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండలంలో మహిళలు నవరంగాల్లో అభివృద్ధి చెందాలనే కాన్సెప్ట్‌ను తెలియజేసే రంగాలను ప్రదర్శించారు. అలాగే కొత్తగంజ్‌లోని నీలకంఠ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద వీరహనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం, బోయపల్లి, పద్మావతీ కాలనీలో కొలువుదీరిన గణనాథులను ఎంపీ డీకే అరుణ దర్శించుకొని పూజలు చేశారు.

నవాబుపేట/రాజాపూర్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాజాపూర్ మండలంలోని రాయపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మంగళవారం నిమజ్జనానికి తరలించారు. భజనలు, కోలాటాల కోలాహలం మధ్యన ఊరేగింపు నిర్వహించి గ్రామ శివారులోని చిన్నకుంటలో నిమజ్జనం చేశారు.



నవాబుపేటలోని రవీంద్ర యువజన సంఘం ఏర్పాటు చేసిన గణపతి వద్ద భక్తులు

న్యాయమూర్తికి వీడ్కోలు

పాలమూరు: జిల్లా కోర్టు ప్రధాన జడ్జిగా సుదీర్ఘకాలంగా పనిచేసి ఇటీవల రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న పాపిరెడ్డిని మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్లబ్‌లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తరఫున జడ్జిలు, సీనియర్ న్యాయవాదులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నగరంలోని విఘ్నేశ్వరకాలనీలో నెలకొన్న సమస్యలను వీలైనంత వరకు పరిష్కరిస్తామని మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా సీసీరోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేవని వారు ఫిర్యాదు చేశారు. అనంతరం లక్ష్మీనగర్‌కాలనీ, శేషాద్రినగర్‌లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణేశ్ విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపు సెట్విన్ కేంద్రం ప్రారంభం

జడ్చర్ల: జడ్చర్లలో సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ఈ నెల 4న ప్రారంభించనున్నట్లు సెంటర్ కోఆర్డి నేటర్ విజయ్‌కుమార్ తెలిపారు. మంత్రి వా కిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, సెట్విన్ చై ర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

‘42శాతం రిజర్వేషన్లపై నమ్మకం లేదు’

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తుందన్న నమ్మకం లేదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్‌సాగర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణను చేపట్టకుండా దాదాపు 8నెలలు కాలాన్ని వృథా చేసిందని, మొక్కుబడిగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు కూడా బయట పెట్టలేదని ఆరోపించారు. అలాంటప్పుడు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సీ ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చితే 31బీ ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్

నవాబుపేట: బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మండలంలోని లోకిరేవుకు చెందిన శ్రీనివాస్‌ను నియమించారు. ఈమేరకు మంగళవారం ఎంపీ డీకే అరుణ సమక్షంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎంపీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి గణేశ్ తదితరులు ఎంపీ, జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు.

అటెన్షన్ ప్లీజ్

శిథిలావస్థకు పోలీస్‌క్వార్టర్స్



శిథిలావస్థలో ఉన్న బాలానగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలోని పోలీస్‌క్వార్టర్స్

రాజాపూర్(బాలానగర్): బాలానగర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన పోలీస్ నివాస గృహాలు శిథిలావస్థకు చేరాయి. 44వ జాతీయ రహదారిపై ఉన్న పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే పోలీసులకు ఖాళీ సమయాల్లో కాస్త వి శ్రాంతి తీసుకోవాలన్నా.. పోలీస్‌క్వాటర్స్ లేక పోవడంతో విధినిర్వహణలో ఉండే పోలీసు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో క్వార్టర్స్ నిర్మించేందుకు కావాల్సిన స్థలం ఉన్నప్పటికీ క్వార్టర్స్ నిర్మించేందుకు పాలకులు, అధికారులు పట్టించుకోంవడంలేదని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగి విషపురుగులకు శిథిలావస్థలో ఉన్న పోలీస్‌క్వాటర్స్ నిలయాలుగా మారాయి.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తదితరులు



జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



అడ్డాకులలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళి

జడ్చర్ల/స్టేషన్‌మహబూబ్‌నగర్/మిడ్జిల్/రాజాపూర్/చిన్నచింతకుంట/దేవరకద్ర/నవాబుపేట/అడ్డాకుల: : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జడ్చర్లకు ఆయన చేసిన అభివృద్ధిని మరువలేమన్నారు. పోలేపల్లి సెజ్ ఏర్పాటుతో ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. కార్యక్రమంలో మున్సిప ల్ చైర్‌పర్సన్ పుష్పలత, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు చౌహాన్, రాజు, రమేశ్, మాజీ ఎంపీపీ నిత్యానందం , గోప్లాపూర్ యాద య్య పాల్గొన్నారు.

❖ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత సీఎం రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, వినోద్‌కుమార్, సీజే బెనహర్, గోపాల్‌యాదవ్,రాజేందర్‌రె డ్డి, లింగంనాయక్, ఆంజనేయులు, అజ్మత్‌అలీ, అ వేజ్, పీర్‌సాధిక్, షాఫైసల్,బాలస్వామి పాల్గొన్నారు.



చిన్నచింతకుంటలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

❖ మిడ్జిల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వ్ద వైఎస్సార్ చిత్రపటం వద్ద నాయకులు సాయిలు, మల్లికార్జున్‌రెడ్డి, ఆదాం, రఘుపతిరెడ్డి, ఉస్మాన్, పర్వతాలు, జహీర్, కృష్ణయ్య, శివప్రసాద్, బాలయ్య, యాదయ్య,నర్సింహులుగుప్తా నివాళులర్పించారు.

❖ రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుష్యంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్‌గౌడ్ నాయకులు శ్రీనువాస్‌నాయక్, గో వర్ధన్ రెడ్డి, నరహరి, కృష్ణయ్య, శ్రీధర్‌రెడ్డి, యాదయ్య,విక్రమ్‌రెడ్డి, వెంకట్,శివకుమార్ పాల్గొన్నారు.

❖ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, మండల నాయకులు అంజిల్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, కొండశ్రీనివా స్‌రెడ్డి, రాంపాండు, ఫారూఖ్, బాలస్వామి, నర్వశ్రీను, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

❖ చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఎదుట ఏర్పాటు చేసిన రాజశేఖరరెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతాప్, శాంషన్, మహిమూ ద్, జాకీర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

❖ నవాబుపేట మండలంలోని తీగలపల్లి, గురుకుంటలో వైఎస్సార్ విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుశ్యంత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లింగం, వైస్ చైర్మన్ తులసీరాంనాయక్, మైసమ్మ చైర్మన్ జగన్, వైఎస్సార్ పార్టీ మాజీ నాయకులు శ్యాముల్, జంగయ్య, ఆశన్న, భీమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

❖ అడ్డాకులలో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీహరి, నాగార్జున్ రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, దశరత్‌రెడ్డి, భీమన్నయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శకుంతల, శేఖర్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.



తీగలపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



రాజాపూర్‌లో నివాళులర్పిస్తున్న దుష్యంత్‌రెడ్డి

స్వచ్ఛందంగా మరమ్మతు



రాజాపూర్: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని బీబీనగర్ తదితర తండాల మట్టి రోడ్లు దెబ్బతిని గుంతలమయంగా మారాయి. మంగళవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశానుసారం సింగమ్మతండా వాసి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌నాయక్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి గుంతలకు మట్టిపోయించి చదును చేయించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్, నరేందర్, గోవింద్ పాల్గొన్నారు.

నేటినుంచి ఉపవాస ప్రార్థన పండుగలు

స్టేషన్ మహబూబ్‌నగర్: రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఈనెల 5వరకు జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉపవాస ప్రార్థన పండుగలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ బీఎస్.పరంజ్యోతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రార్థనలకు అంతర్జాతీయ ముఖ్య ప్రసంగికులు చార్లెస్ జాకోబ్, డాక్టర్ ఆషీర్ ఆండ్రూస్, కేవీపాల్, థెరిసాపాల్, ఫ్రెడీపాల్, షాలోమ్‌రాజ్ హాజరై ఆరాధనతోపాటు దేవుని వాక్యాన్ని అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.